ONE PERSON CAN MAKE DIFFERENCE
B.K. YADAV FOUNDATION

# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం,
అక్టోబరు 17, 2024

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-

## హైడ్రాకు జీహెచ్ఎంసీ, మునిసిపల్ అధికారాల బదిలీ

రాష్ట్ర పురపాలక శాఖ ఉత్తర్వులు

కూల్చివేతలకు న్యాయపరమైన ఇబ్బందులు తొలగినట్లే

హైడ్రాకు మరింత బలం చేకూరింది: కమిషనర్ రంగనాథ్



హైదరాబాద్, అక్టోబరు 16 : జీహెచ్ఎంసీ పరిధిలోని పలు అధికారాలను హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఎసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ(హైడ్రా)కు బదలాయిస్తూ రాష్ట్ర పురపాలక శాఖ బుధవారం ఉత్తర్వులు (జీవో–191) జారీ చేసింది. జీహెచ్ఎంసీ–1955 చట్టంలోని సెక్షన్ 374–బీ ప్రకారం చెరువులు, పార్కులు, ప్రభుత్వ ఖాళీ స్థలాలు, రోడ్లు, డ్రైన్‌ల పరిరక్షించాల్సి ఉంటుంది. ఈ అధికారాలను హైడ్రాకు బదిలీ చేయాలని నిర్ణయించిన ప్రభుత్వం.. మంత్రివర్గ ఆమోదంతో ఆర్డినెన్సు ప్రతిపాదనలను గవర్నర్‌కు పంపింది. దీనిని ఆమోదిస్తూ ఈ నెల 3వ తేదీన గవర్నర్.. గెజిట్ విడుదల చేశారు. ఈ మేరకు తాజాగా పురపాలక శాఖ జీవో 191ను జారీ చేసింది. ఆర్డినెన్స్, జీవో జారీతో హైడ్రా చర్యలకు

(మిగతా 2వ పేజీలో)



## బకాయిలున్న మిల్లర్లకు ధాన్యం ఇవ్వబోం

ఉపేక్షించేది లేదు.. కఠిన వైఖరి అవలంబిస్తాం

మంత్రివర్గ ఉప సంఘం సమావేశంలో నిర్ణయం

సన్న ధాన్యం మిల్లింగ్ చేస్తే వచ్చేది 58% బియ్యమే

నష్ట పరిహారం చెల్లించాలని కోరిన రైస్ మిల్లర్లు



## పాత అప్పులు, వడ్డీలకే రూ.56,440 కోట్లు కట్టాం

మేము వచ్చాక చేసిన అప్పులు రూ.49,618 కోట్లు

కేటీఆర్‌కు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కౌంటర్

వడ్డీలు చెల్లించేందుకే కొత్త అప్పులు

ఆర్థిక వ్యవస్థ నడ్డి విరిచిన మిమ్మల్ని దేంతో కొట్టాలి: మంత్రి సీతక్క

హైదరాబాద్, అక్టోబరు 16 : గత ప్రభుత్వం చేసిన అప్పులకు సంబంధించి వడ్డీలు/అసలుకే ఇప్పటిదాకా రూ.56,440కోట్లు కట్టామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ రూ.80 వేల కోట్లకు పైగా అప్పులు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం... ఒక్క ప్రాజెక్టు అయినా కట్టిందా...? డబ్బులు ఎవరి జేబుల్లోకి వెళ్లాయి? అని 'ఎక్స్' వేదికగా కేటీఆర్ అడిగిన ప్రశ్నకు భట్టి కౌంటర్ ఇచ్చారు. 2023 డిసెంబరు నుంచి ఈనెల 15వ తేదీ దాకా రూ.49,618 కోట్ల అప్పులు చేశామని, ఇందులో మూలధన వ్యయం

(మిగతా 2వ పేజీలో)



## ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, వైఎస్సార్ జిల్లాలకు ఆకస్మిక వరద హెచ్చరికలు

బంగాళాఖాతంలో వాయుగుండం

నెల్లూరుకు 370 కి.మీ దూరంలో కేంద్రీకృతం

భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం

లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్న వాతావరణశాఖ

## తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన మార్పు ఇదే: హరీశ్‌రావు



ఉన్న పథకాలను బంద్ పెట్టడమే కాంగ్రెస్ తెచ్చిన మార్పు అని విమర్శ

అభివృద్ధి నిధులు ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని మండిపాటు

ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదన్న హరీశ్‌రావు



## నా ఫామ్‌హౌస్ అక్రమమైతే కూల్చేయండి ::: కేటీఆర్

# గేమ్ చేంజర్లుగా కొత్త పాలసీలు

ఇకపై థింక్ గ్లోబల్.. యాక్ట్ గ్లోబల్.. ప్రతి ఇంట్లోనూ ఒక వ్యాపారవేత్త

ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పన.. అమరావతే ఏకైక రాజధాని

ఆర్థిక రాజధానిగా విశాఖ.. కర్నూలులో హైకోర్టు బెంచ్

ఇక ప్రైవేటు ఇండస్ట్రియల్ పార్కులు.. రాజధానిలో టాటా ఇన్నోవేషన్ హబ్

విశాఖ రాజమండ్రి, తిరుపతి, విజయవాడ/గుంటూరు, అనంతలో జోన్లు

కేబినెట్‌లో కీలక నిర్ణయాలు.. మీడియాకు వెల్లడించిన సీఎం చంద్రబాబు

అమరావతి, అక్టోబరు 16 : రాష్ట్రంలోని ప్రతి కుటుంబం నుంచీ ఒక వ్యాపారవేత్త తయారయ్యేలా, ఐదేళ్లలో యువతకు ఇరవై లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ఆరు పాలసీలను రూపొందించామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. రాష్ట్ర మంత్రి మండలి ఆమోదించిన ఆరు పాలసీలు గేమ్ చేంజర్లుగా నిలుస్తాయని వ్యాఖ్యానించారు. పారిశ్రామికవేత్తలకు మళ్లీ నమ్మకం కుదిరేందుకుగాను అన్ని చర్యలూ తీసుకుంటున్నామని తెలిపారు. అమరావతే ఏకైక రాజధానిగా ఉంటుందని పునరుద్ఘాటించారు. విశాఖ ఆర్థిక రాజధానిగా ఉంటుందని, కర్నూలుకు హైకోర్టు బెంచ్ వస్తుందని తెలిపారు. బుధవారం మంత్రివర్గ సమావేశం అనంతరం వెలగపూడి సచివాలయంలో మంత్రులు కొలుసు పార్థసారథి, కొండపల్లి శ్రీనివాస్, టీజీ భరత్‌లతో కలసి చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. పెట్టుబడుల ఆకర్షణ.. ఉద్యోగాల కల్పన లక్ష్యంగా ఎలక్ట్రానిక్, ఇండస్ట్రియల్, క్లీన్ ఎనర్జీ, ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ డెవల్‌పమెంట్, ఎంఎసఎంఈ పాలసీ, ప్లగ్ అండ్ ప్లే ఇండిస్ట్రియల్ పాలసీలను తీసుకువచ్చామని చంద్రబాబు చెప్పారు. ఇంకా ఆయన ఏమన్నారంటే....

**రతన్ టాటా ఇన్నోవేషన్ జోన్‌లు..**

"అమరావతిలో రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్‌ను ఏర్పాటు చేస్తాం. ఈ హబ్ ద్వారా పారిశ్రామిక, వాణిజ్య వేత్తలకు అవసరమైన మేథో, సాంకేతిక పరిజ్ఞానాన్ని బదలాయించుకోవచ్చు. విశాఖ,

(మిగతా 2వ పేజీలో)






## ఎక్కడి వారు అక్కడికి వెళ్లాల్సిందే!



తెలంగాణ అయితే ఏంటి? ఏపీ అయితే ఏంటి?

ముందు రిపోర్ట్ చేయండి.. తర్వాత విచారిస్తాం

ఐఏఎస్ అధికారులు అయితే.. స్టే ఇవ్వాలా?

ప్రతిసారీ జోక్యం చేసుకుంటే పాలనకు ఇబ్బంది

మీరు ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలి

ఏడుగురు ఐఏఎస్‌లకు స్పష్టం చేసిన హైకోర్టు

డీవోపీటీ ఉత్తర్వులపై స్టే ఇచ్చేందుకు నిరాకరణ

స్టే కోసం ఐఏఎస్ అధికారుల పట్టు

పిటిషన్లను కొట్టివేసిన న్యాయస్థానం

ఆంధ్రప్రదేశ్‌కు వాకాటి కరుణ,

ఆమ్రపాలి, వాణీప్రసాద్, రొనాల్డ్ రోస్

తెలంగాణకు సృజన, శివశంకర్, హరికిరణ్

హైదరాబాద్, అక్టోబరు 16 : క్యాడర్ వివాదంలో ఉన్న ఐఏఎస్ అధికారులకు హైకోర్టులోనూ ఎదురుదెబ్బ తగిలింది. ఈ నెల 16న ఎవరికి కేటాయించిన రాష్ట్రాల్లో వారు రిపోర్ట్ చే యాలంటూ కేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్ (క్యాట్) ఇచ్చిన ఆదే శాలపై స్టే ఇవ్వాలని కోరుతూ ఏడుగురు ఐఏఎస్ అధికారులు హైకోర్టులో బుధవారం లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్లను అత్యవసరంగా విచారించేందుకు జస్టిస్ అభినందన్‌కుమార్ షావిలి, జస్టిస్ అలిశెట్టి లక్ష్మీనారాయణ ధర్మాసనం అంగీకరించింది. మధ్యాహ్నం 2.30 గంటల తర్వాత పిటిషన్లను విచారణకు స్వీకరించింది. విచారణ సందర్భంగా ధర్మాసనం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. ఐఏఎసలు అయినంత మాత్రాన స్టే ఇవ్వాలా? అని ప్రశ్నించింది. వాణీప్రసాద్, వాకాటి కరుణ, ఆమ్రపాలి కాట, రొనాల్డ్ రోస్ (తెలంగాణ), జి.సృజన, లోతేటి శివశంకర్, సి.హరికిరణ్ (ఏపీ) ఎవరి రాష్ట్రాల్లో వారు రిపోర్ట్ చేయాల్సిందేనని స్పష్టం చేసింది. కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ (డీవోపీటీ) ఇచ్చిన ఉత్తర్వులపై

(మిగతా 2వ పేజీలో)

# మానవసేవే మాధవసేవ అన్న సూక్తిని త్రికరణశుద్ధిగా ఆచరించే యువనేత గూడూరు మంజునాథ్‌రెడ్డి

## చదువుతోపాటు దేశం కోసం ధర్మం కోసం బిజెపి పార్టీకి సేవలు -తన తండ్రి జ్ఞాపకార్థం గ్రామంలో సేవా కార్యక్రమాలు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన కీర్తిశేషులు గూడూరు శ్రీనివాస్ రెడ్డి కుమారుడు గూడూరు మంజునాథ్ రెడ్డి 16 సంవత్సరాల వయసులో చదువుకుంటూనే తన తండ్రి గూడూరు శ్రీనివాస్ రెడ్డి జ్ఞాపకార్థం నిరుపేదలకు సేవా కార్యక్రమాలను చేస్తూ మానవసేవే మాధవ సేవ అన్న సూక్తిని త్రికరణ శుద్ధిగా ఆచరిస్తూ గ్రామంలో ఆపదలో ఉన్నవారికి అధిక సహాయం అందిస్తూ. పేద కుటుంబాలకు నిత్యవసర వస్తువులు అందజేస్తూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేస్తూ వేసవి సమయంలో గ్రామంలో 3 సంవత్సరాలుగా









చలివేంద్రాన్ని ఏర్పాటు, కరోనా సమయంలో శానిటైజర్ బ్లీచింగ్ పౌడర్ పంపిణీ కార్యక్రమాలు చేస్తూ బతుకమ్మ పండుగ రోజు బతుకమ్మలకు చీరల పంపిణీ కార్యక్రమం చిన్న వయసులో ఆదర్శంగా నిలిచే కార్యక్రమాలు నిర్వహిస్తూ మరొకవైపు మోడీజీ పాలనపై కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితుడై దేశం కోసం- ధర్మం కోసం బిజెపి సిద్ధాంతాలకు కట్టుబడి ఆ పార్టీ కార్యక్రమాలలో పాల్గొంటూ బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతూ తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న యువనేత గూడూరు మంజునాథ్ రెడ్డి చేసిన కొన్ని కార్యక్రమాలు మీ ముందుకు

1 నిరుపేద పెండ్లికి బియ్యం పంపిణీ 2 ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బౌల్స్ పంపిణీ 3 కరోనా సమయంలో శాంటైజర్ మాస్కులు పంపిణీ 4 గ్రామంలో కరోనా సోకిన వ్యక్తులకు పోషకాహారం పదార్థాల పంపిణీ 5 కరోనా సమయంలో కాలనీలలో బ్లీచింగ్ పౌడర్ పంపిణీ 6 నిరుపేద కుటుంబాలకు నిత్యవసర వస్తువుల పంపిణీ 7 వేసవికాలం గ్రామంలో మూడు సంవత్సరాలుగా చలివేంద్రం ఏర్పాటు 8 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రోత్సాహక బహుమతుల అందజేత 9 గ్రామంలోని వృద్ధులకు దుప్పట్ల పంపిణీ 10 బతకమ్మ పండగ రోజు ప్రోత్సాహంగా చీరల పంపిణీ

గూడూరు మంజునాథ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ పేద ప్రజలకు తన సేవలను భారతీయ జనతా పార్టీ బలోపేతానికి ఇలాగే కృషి చేయాలని కోరుకుంటూ..!

**వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గొల్లూరి గణేష్ సాగర్**

---

## ఆర్టీసీ డ్రైవర్ పై పోకిరిల దాడి. తీవ్ర గాయాలతో ఆర్టీసీ తార్నాక హాస్పిటల్ లో చేరిక

### దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి యూనియన్ నాయకుల డిమాండ్

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి : హయత్ నగర్ కుంట్లూరు ప్రాంతంలో రోడ్డుకు అడ్డంగా పెట్టిన కారు తీయమని ఆర్టీసీ డ్రైవర్ నీతి కార్ శ్రీనివాస్ ఆరన్ కొట్టినట్లు తెలిపారు కారులో ఉన్న యువకులు ఆరన్ కొడతావా అంటూ ఆర్టీసీ డ్రైవర్ పై తీవ్రంగా దాడి చేశారు వీడియో తీస్తున్న కండక్టర్ వెంకయ్య పై కూడా దాడి చేశారని యువకులు మద్యం సేవించి ఉన్నారని ప్రయాణికులు చెబుతున్నట్లు సమాచారం తీవ్ర గాయాలకు గురైన డ్రైవర్ శ్రీనివాస్ ఆర్టీసీ తార్నాక హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నట్లు తెలుస్తోంది మద్యం సేవించి ఆర్టీసీ డ్రైవర్ కండక్టర్ల పై చేయి చేసుకున్న వారిని తక్షణమే అరెస్టు చేయాలని కఠినంగా శిక్షించాలని ఆర్టీసీ యూనియన్ నాయకులు డిమాండ్ చేస్తున్నారు





### జూనియర్ ప్రో కబడ్డీ పోటీల్లో

## లార్డ్స్ విద్యార్థుల జయకేతనం

బాలాపూర్, వార్త మిర్రర్ : స్టార్ స్పోర్ట్స్ , గచ్చిబౌలి స్టేడియం లో నిర్వహిస్తున్న ప్రో కబడ్డీ సీజన్ 5 లో లార్డ్స్ విద్యార్థులు ఫైనల్ కి క్వాలిఫై అయ్యారు. మొదటి రౌండ్ లో ఎస్సార్ డిజి పాఠశాల విద్యార్థుల పైన 16-29 స్కోర్ తో, రెండవ రౌండ్లో భారతీ విద్యా భవన్ విద్యార్థుల పైన 17-33 స్కోర్ తో గెలుపొందారు. ప్రో కబడ్డీ లో అర్హత సాధించిన విద్యార్థులను లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ సిద్దాల బీరప్ప, బెర్లు శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్ గౌడ్, ప్రిన్సిపాల్లు రామిడి సంతోష్, బానూరు శ్రీనివాస్ రెడ్డి , ఇంచార్జి అభిలాష్, పి. ఇ. టీ రమేష్, వెంకటేష్ లు అభినందించారు

---

# కబ్జాదారుల నుంచి జర్నలిస్టులకు రక్షణ కల్పించండి

### విశాఖ జిల్లా కలెక్టర్ కు"విశాఖ టుడే"పత్రిక అధినేత మహేష్ బాబు ఆధ్వర్యంలో జర్నలిస్టుల వినతి

### సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్

### విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటానని హామీ

విశాఖపట్నం వార్త మిర్రర్ : జర్నలిస్టులపై తరచూ కబ్జాదారులు చేస్తున్న దాడులను అరికట్టాలని, వారి నుంచి తగు రక్షణ కల్పించాలని కోరుతూ"విశాఖ టుడే"దినపత్రిక అధినేత మహేష్ బాబు ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టులు మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ హరేంద్రప్రసాద్ వినతిపత్రం సమర్పించారు. ప్రధానంగా గాజువాకలో జరుగుతున్న భూకబ్జాలపై వార్తలు ప్రచురిస్తే కొంతమంది అధికారులు కబ్జాదారులకు సహకరిస్తూ వార్తలు రాసిన విలేకరుల పైన యాజమాన్యాల పైన తప్పుడు కేసులు బనాయిస్తున్నారని దీన్ని అరికట్టాలని కలెక్టర్ కోరారు. అధికారులు తాము ప్రచురించే వార్తల్లోని వాస్తవాలను పక్కనపెట్టి కబ్జాదారులకు సహకరిస్తున్నారని ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాల్సిన అధికారులు కబ్జాదారులకు సహకరిస్తూ అవినీతికి పాల్పడుతున్నారని దీనిని వెలుగులోకి తీసుకొస్తున్న జర్నలిస్టులను మానసికంగా శారీరకంగా హింసిస్తున్నారని తెలిపారు. వాస్తవాలను పరిగణలోకి తీసుకొని తగు విచారణ చేయాలని అంతేకాకుండా పత్రికా స్వేచ్ఛకు భంగం వాటిల్లకుండా చూడాలని కలెక్టర్ ను కోరారు. వార్తలు రాస్తున్న విలేకరులపై తప్పుడు కేసులు బనాయిస్తున్న



వారిపై తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. దీనికైనా సానుకూలంగా స్పందిస్తూ తక్షణ విచారణ చేయిస్తానని పత్రిక విలేకరులకు ప్రభుత్వ పరంగా తగు రక్షణ కల్పిస్తామని కబ్జాదారులకు వంతపడుతున్నారు అధికారుల పై విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో మహేష్ బాబు తో పాటు నగరంలోని వివిధ పత్రికల్లో పనిచేస్తున్న పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.



## మీర్ పేట సిఐని సన్మానించిన కార్పొరేటర్లు

బాలాపూర్, వార్త మిర్రర్ : గత నెల రోజులుగా మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో జరుగుతున్న వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు, దసరా దుర్గామాత నవరాత్రి ఉత్సవాలలో శాంతిభద్రతలను తన పోలీసు సిబ్బందిచే సమర్థవంతంగా నిర్వహించిన మీర్ పేట్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు ని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, దోమలపల్లి ధనలక్ష్మి రాజ్ కుమార్ సన్మానించారు

---



# విద్యుత్ షాక్‌తో రైతు కూలీ మృతి

మిర్యాలగూడ అక్టోబర్ 16:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం ఎర్రావులపాడు గ్రామంలో బుధవారం ఉదయం పదిగంటల సమయంలో పరిక గోపయ్య(47) విద్యుతాఘాతానికి గురై మరణించాడు. కూలి పని చేసుకునే గోపయ్యను ఎర్రావులపాడు గ్రామానికి చెందిన నామ అరుణ్ అనే వ్యక్తి తన పొలంలో విద్యుత్ మోటరు పనిచేయడం లేదని తీసుకు వెళ్లడం వలన ట్రాన్స్ఫార్మర్ దగ్గర ఫీజులు వేసే క్రమంలో గోపయ్య విద్యుతాఘాతానికి గురి కావడంతో మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా డాక్టర్ పరిశీలించి మరణించినాడని తెలిపారు. మృతుని భార్య పరికే రఘునాథ ఇచ్చిన దరఖాస్తు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ పి.లోకేష్ కుమార్ తెలిపారు.మృతునికి ఒక కొడుకు సాకేత్, కుమార్తె స్వరూప కలరన్నారు. మృతదేహానికి పోస్టు మార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు.



## ఐ ఎన్ టి యు సి నారాయణపురం మండలశాఖ ఎన్నిక అధ్యక్షులుగా చెక్కనర్సింహా

సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 16:( వార్త మిర్రర్) మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన చెక్క నర్సింహాచౌటుప్పల్ మండల కేంద్రంలోని రాజీవ్ స్మారక భవనంలో నారాయణపురం ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షుడిగా ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బోయ రామచందర్ మరియు ఐ ఎన్ టి యు సి మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు ఎస్.కె బడేసాబ్ నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షులు చెక్క నరసింహ మాట్లాడుతూ తన నియమాకానికి సహకరించిన ఆల్ ఇండియా ఐ ఎన్ టి యు సి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి సంజీవరెడ్డి మరియు జాతీయ ఐ ఎన్ టి యు సి ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎర్రగోని నాగన్న గౌడ్ మరియు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు సుడుగు జీవన్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మైలారం రాములు, బైకని నరేందర్ యాదవ్ మాజీ వార్డ్ మెంబర్ బోయిని నర్సింహా, మాజీ ఐ ఎన్ టి యు సి గ్రామ శాఖ అధ్యక్షుడు చెక్క విజయ్, చింతల లింగస్వామి, అబ్బనగోని వంశీ, చెక్క కిరణ్ కుమార్, నూతి నర్సింహా, ఏనుగు శివ మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఐ ఎన్ టి యు సి జాయింట్ సెక్యూరిటీగా రాచకొండ లింగస్వామి

సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 16 :( వార్త మిర్రర్ ) : యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కుర్మకొత్తగూడెం గ్రామానికి చెందిన రాచకొండ లింగస్వామిని ఐ ఎన్ టి సి జిల్లా జాయింట్ సెక్రెటరీగా నియమిస్తు తెలంగాణ కాంగ్రెస్ కమిటీ లేబర్ సెల్ చైర్మన్ ఆర్ ప్రకాష్ గౌడ్ ఈ రోజు హైదరాబాద్ లో నియామక పత్రం అందజేయడం జరిగింది. రాచకొండ లింగస్వామి ఒక రజక కులానికి చెందిన సాధారణ కుటుంబం నుండి మండల ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి గా ఐఎన్టీయూసీ మండల అధ్యక్షునిగా, పనిచేసి అంచలంచెలుగా ఎదుగుతూ ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లా ఐ ఎన్ టి యు సి జయింట్ సెక్రెటరీగా నియమితులైనరు తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు సుడిగు జీవన్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కరంటోతు ప్రజ్ఞా నాయక్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు పులమోని శంకర్ ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షుడు దొల్ల గణేష్ పాల్గొన్నారు.




## పాలిశుద్ధ్య కార్మికులకు చెత్తను వెత్తే పరికరాలను అందజేసిన మున్సిపల్ చైర్మన్

మిర్యాలగూడ అక్టోబర్ 16:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మున్సిపాలిటీని స్వచ్ఛ మిర్యాలగూడ చేయడంలో పారిశుద్ధ్య సిబ్బంది కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ కోరారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు చెత్తా ఎత్తే 96 వీల్ బారోలను అందజేసి ఆయన మాట్లాడుతూ పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన పరికరాలు అందజేసేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన చెప్పారు. మిర్యాలగూడ మునిసిపాలిటీని నంబర్ ఒన్ గా తీర్చి దిద్దేందుకు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్ కోరారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నాగలక్ష్మి భార్గవ్, కౌన్సిలర్లు అమృతం దుర్గా సత్యం, పోదిల చంద్రకళ, కుర్ర చైతన్య, సాధినేని ప్రవంతి, సాదేఖా ఖాదర్, తలకోల సుజాత, ఎం.ఎ.సలీం, మల్గం రమేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, జావాన్లు సాదిక్ అలి, నాగరాజు పాల్గొన్నారు.

## ఇంకెన్ని రోజులు ఈ కంకర

వార్త మిర్రర్ మల్లాపూర్ అక్టోబర్ 16 :



గుండంపల్లి గ్రామం నుండి మల్లాపూర్ రహదారి రోడ్డు వేయడానికి గత వేసవికాలం కంకర పోసి రోడ్డు వేయకుండా విడిచిపెట్టారు నెలలు గడుస్తున్న ఇంకా తారు రోడ్డు వేయకపోవడంతో గ్రామంలోని రైతులు, పశువులు డెబ్భై శాతం ప్రతిరోజు అటుగా వెళ్లక తప్పని పరిస్థితి ఎందుకంటే అటువైపు మాత్రమే తోట పొలలు, పశువులు గోర్లు, మేకలు, గేదెలు,ఆవులు మేత మేయడానికి స్థలం ఉన్నాయి కాబట్టి పశువులకు డెక్కలు మెత్తవాడం, కుంట్లు రావడం వంటివి జరుగుతున్నాయని పశువుల కాపరులు వాపోతున్నారు. రైతులు పంట పొలాల దగ్గరికి వెళ్లడానికి ఇబ్బందిగా ఉంది అలాగే మల్లాపూర్ నుండి గుండంపల్లి మీదుగా వెళ్లే వాహనదారులకు, గుండంపల్లి నుండి మండల కేంద్రానికి వచ్చే వారికి చాలా ఇబ్బందిగా ఉంది. అలాగే మల్లాపూర్ మండల కేంద్రానికి వడ్డెర కాలనీ వెళ్లే దారిని కూడా అదే సమయంలో కంకర పోసి ఇంతవరకు రోడ్డు వేయకపోవడంతో వడ్డెర కాలనీ వాసులకు చాలా ఇబ్బందిగా ఉంది వడ్డెర కాలనీలో ఒక్క ప్రైమరీ స్కూల్ తప్ప ప్రతి అవసరానికి మండల కేంద్రానికి రాక తప్పని పరిస్థితి. నిత్యవసర సరకులు, రేషన్ ఇలా ప్రతి పనికి మండల కేంద్రానికి రోజుకి చాలాసార్లు వస్తారు ఆ కంకర తేలిన రోడ్ లో నడవడానికి మరియు వాహనదారులకు చాలా ఇబ్బందిగా ఉంది అని వాపోతున్నారు



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన డి ఎన్ఆర్

కల్వకుర్తి.ఊర్కొండ అక్టోబర్ 16 వార్త మిర్రర్ ప్రతినిధి:–ఊర్కొండ మండల పరిధిలోని రేవల్లి గ్రామానికి చెందిన వసంతపురం నాగమ్మ(40) గుండె పోటుతో మరణించడం జరిగింది. మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు అయ్యుబ్ పాష ద్వారా విషయం తెలుసుకున్న పేద ప్రజల దైవం,జన నేత,మండల కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షులు ద్యాప నిఖిల్ రెడ్డి యువసేన పేరిట అంత్యక్రియలకు రూ”5000 తక్షణ ఆర్థిక సహాయం అందజేశారు.ఈ నగదును గ్రామ కాంగ్రెస్ నాయకులు, యువసేన సభ్యులు మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు అయ్యుబ్ పాష మరియు పిఎ సిఎస్ డైరెక్టర్ ఫరీద్ మరియు కాంగ్రెస్ నాయకులు రొడ్డ బంగారు,కాటమోని వెంకటయ్య,కర్రోల్ల వెంకటయ్య,మహ్మద్ ఖాజ, కురిమిద్దె జంగయ్య, ఎర్రోళ్ల పరుష రాములు,మాల కృష్ణయ్య,కర్రోల్ల శాంతయ్య, దూళ్ళ చిన్న బాల య్య,బాల స్వామి, సుధాకర్, దూళ్ల రాములు, మహేష్, లక్ష్మయ్య,జంగయ్య,చిన్నయ్య, ఖాసీం ,కేశవులు, చంద్రయ్య, శివ వెంకటయ్య, హనుమయ్య,చిన్న పెంటయ్య, ప్రేమ్, ఆంజ నేయులు, తప్పెట బంగారు మరియు యువసేన సభ్యులు పాల్గొని సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు అయ్యుబ్ పాష గారు మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా ఊర్కొండ మండలంల పరిధి లోని అన్ని గ్రామాల ప్రజలను తన సొంత కుటుంబ సభ్యులుగా భావిస్తూ, ఏ ఆపద వచ్చిన తక్షణమే స్పందిస్తూ సహాయ సహకారాలు అందిస్తున్న ద్యాప నిఖిల్ రెడ్డి అని యువసేన పేరిట చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు.



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన “ద్యాప నిఖిల్ రెడ్డి”

కల్వకుర్తి.ఊర్కొండ అక్టోబర్16 వార్త మిర్రర్ ప్రతినిధి:–ఊర్కొండ మండలంలోని గుండ్లగుంటపల్లి గ్రామానికి చెందిన పర్వతం రాములమ్మ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది.విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ద్వారా రూ”5000 అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్ నాయకులు కొండపల్లి కొండల్, ఆనంద్, రంగయ్య, ఠాగూర్, ఎల్లయ్య, లక్ష్మయ్యలి తదితరులు పాల్గొన్నారు




## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

### - తెల్ దేవర్పల్లి గ్రామంలో వైద్య శిబిరాన్ని ప్రారంభించిన జాలే నరసింహారెడ్డి

చందంపేట అక్టోబర్ 16 వార్త మిర్రర్ :

గ్రామీణ ప్రాంతాల ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం లయన్స్ క్లబ్ పాటుపడుతుందని ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ అన్నారు. చందంపేట మండలంలోని తెల్దర్పల్లి గ్రామంలో యశోద ఆసుపత్రి మలక్పేట వారిచే లకుమారపు గురువయ్య దొడ్డిశెట్టి దొడ్డి సాయన్న గార్ల జ్ఞాపకార్థం లకు మారపు మల్లయ్య సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని పిఎసిఎస్ చైర్మన్ జాల నరసింహారెడ్డి ప్రారంభించారు. 350 మందికి ఉచితంగా వివిధ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి 300 జనాభా గలిగిన తండాలు మొదలుకొని మేజర్ గ్రామపంచాయతీ వరకు తమ కార్యక్రమాలను విస్తరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్, చిలుకూరు నిరంజన్, జోన్ చైర్మన్ బిక్షమయ్య, క్యాంప్ చైర్మన్ చీదర్ల వెంకటేశ్వర్లు, లకుమారపు మల్లయ్య,ఎం జె ఎఫ్ గాజుల రాజేష్ , కిరాణా జనరల్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు నీల బుచ్చయ్య, వనం శ్రీనివాస్ తిప్పర్తి రుక్మారెడ్డి, గోవిందు కొండయ్య, కుంచకూరి లక్ష్మణ్, ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ రాము చౌహన్ లకుమారపు యాదయ్య, దొడ్డి మురళి,చందంపేట జడ్పిటిసి బుజ్జి ,తదితరులు పాల్గొన్నారు. జన్మదినాను పురస్కరించుకుని లయన్స్ క్లబ్ దేవరకొండ ఆధ్వర్యం లో ఘనంగా క్యాంపులో చిత్రియాల పిఏసిహెచ్ చైర్మన్ జాల నరసింహారెడ్డి లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ సన్మానించడం జరిగింది.

# ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలి

### బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్.



కల్వకుర్తి అక్టోబర్ 16 వార్త మిర్రర్ ప్రతినిధి:–తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్థని నిర్వీర్యం చేసే పనిలో రేవంత్ సర్కారు ఉందని, రాష్ట్ర ముఖ్యమంత్రి వద్దె విద్యా శాఖను పెట్టుకుని రాష్ట్రంలో ఐదు వేలకు పైగా ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్ లో ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది నెలలు దాటినప్పటికీ ఒక రూపాయి కూడా విద్య వ్యవస్థ కోసం, ఫీజు రియంబర్స్మెంట్ కోసం కేటాయించకపోవడం విడ్డూరమని గణేష్ అన్నారు. ఈరోజు సమీకృత గురుకులాల పేరుతో, ఇంటిగ్రేటెడ్ విద్య అని చెప్పి గురుకుల వ్యవస్థని నిర్వీర్యం చేయాలని ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం పన్నాగం చేస్తుందని.భారత రాష్ట్ర సమితి కేసీఆర్ గారు ముఖ్యమంత్రిగా అన్న సమయంలో పాఠశాలల మౌలిక వసతుల కొరకు మన ఊరు – మన బడి కార్యక్రమాన్ని చేపడితే వాటికి నిధుల కేటాయింపులో అలసత్వం వహిస్తూ, ప్రభుత్వ బడి వ్యవస్థని నీరుగార్చే ప్రయత్నం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని. ఈరోజు ప్రైవేటు విద్యా సంస్థలలో ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థుల సర్టిఫికెట్స్ తిరిగి ఇవ్వడానికి ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యం విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయని ,విద్యార్థుల తల్లిదండ్రులు కళాశాలల నుండి సర్టిఫికెట్లను తిరిగి తీసుకోవడం కోసం బయట అప్పులు చేసి మరి ఫీజులు చెల్లించి సర్టిఫికెట్స్ తెచ్చుకుంటున్నా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం , రేవంత్ గారి సర్కారు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తుందని దారమోని గణేష్ ఎద్దేవా చేశారు. నిన్న రాష్ట్రంలోని ప్రైవేటు డిగ్రీ మరియు పీజీ కళాశాలల యాజమాన్యం గేట్లకు తాళాలు వేసి మరీ నిరసన తెలిపిన ఫీజు బకాయిలు విడుదల కాకపోవడం ఏంటని గణేష్ ఆరోపించారు,వెంటనే విద్యా వ్యవస్థ పైన రేవంత్ రెడ్డి గారి సర్కారుకు చిత్తశుద్ధి ఉంటే ఫీజు బకాయిలను విడుదల చేసి విద్యార్థుల భవితవ్యాన్ని వారి యొక్క భవిష్యత్తుని కాపాడవల సిందిగా ప్రభుత్వానికి బిఆర్ఎస్వీ కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి మరియు టిఆర్ఎస్ నాయకులు ఐల శేఖర్ గౌడ్, పేర కృష్ణ,అల్లుడు కృష్ణ,వర్కల పరుషరాములు, రమేష్,నాగరాజు పాల్గొన్నారు.

## అట్రాసిటీ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చొరవ : జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.

ములుగు,అక్టోబర్ 16, వార్త మిర్రర్,




ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని.. బాధితులకు సత్వర న్యాయం చేకూర్చాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. బుదవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో అట్రాసిటీ కేసుల పెండింగ్, పురోగతిపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివిధ అంశాలపై చర్చించి కేసుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో భాగంగా జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మణ్ నాయక్, గత సమావేశంలో చర్చించి తీసుకొన్న చర్యల గురించి వివరిస్తూ 36 కేసు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పెండింగ్ ట్రయల్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిని సారించాలని సూచించారు. వెంకటాపూర్, మంగపేట మండలాల్లోని లాండ్ కేసు లను ఎంక్యారీ చేయాలని తహసిల్దార్ లు అదేశించినారు. ఎస్, ఎస్టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ నూతన సభ్యులను నియమించినారు.1. జన్ను రవి2. చింతకృష్ణ3. బానోత్ రాము నాయక్ 4. మురుకుట్ల నరేందర్ 5. సునర్కని రాంబాబు ఇట్టి సమావేశం ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించాలని ను కలెక్టర్ ఆదేశించినారు. క్షేత్ర స్థాయిలో అట్రాసిటీ అంశాలతో ముడిపడి ఉన్న సంఘటనల గురించి ఎప్పటికప్పుడు తమ దృష్టికి తేవాలని అన్నారు. ఎస్సి ఎస్టీ ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్స్ లో అందిస్తున్న మెనూ ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలను పరిగణలోకి తీసుకుని సమస్యలు పరిష్కార దిశగా కృషి చేస్తామని కలెక్టర్ అన్నారు. డి ఎస్ పి డి సి ఆర్ బీ రాములు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించిన ఘటనలు చోటుచేసుకున్నప్పుడు పోలీస్ శాఖ తరపున బాధితులకు తప్పనిసరిగా పూర్తి న్యాయం జరిగేలా కృషి చేస్తున్నామన్నారు. ఈ సమీక్ష లో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, డి ఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, డి ఏ ఓ సురేష్ కుమార్, ఎస్సి కార్పొరేషన్ ఈ డి తుల రవి, బి సి వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి, తహసీల్దార్లు, ఎంపి డి ఓ లు, విజిలెన్సు, మానిటరింగ్ కమిటీ సభ్యులు జన్ను రవి, సునర్కాని రాంబాబు, ముర్కుట్ల నరేంద్ర,చింతా కృష్ణ, బానోత్ రాము నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బాలు నాయక్

గుడిపల్లి అక్టోబర్ 16 వార్త మిర్రర్



గుడిపల్లి మండలం చిలుక మర్రి గ్రామ పరిధిలోని శ్రీ తిరుమల కాటన్ జిన్నింగ్ మిల్ వద్ద దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అనంతరం ఎమ్మెల్యే గారిని మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు డైరెక్టర్లు శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలోనే రైతు భరోసా 7500 రూపాయలు ఇస్తామన్నారు.ఈ నెలాఖరులోగా రూ 2 లక్షల లోపు ఉన్న రైతులకు రుణమాఫీ పూర్తి చేస్తామని తెలిపారు.వచ్చే నెల నుంచి రూ.2 లక్షల పైబడి ఉన్నవారికి మాఫీ చేస్తామని పేర్కొన్నారు.మరో వైపు టీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిందని విమర్శించారు.వరంగల్ డిక్లరేషన్ లో రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం దేశంలో ఏ రాష్ట్రం చెయ్యని విధంగా మూడు దఫాలుగా రైతులకు సుమారు లక్ష రూపాయలు రుణమాఫీ చేసిన ఘనత మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుంది. ప్రతిపక్షాలు అవాక్కులు చేవాక్కులు పేలుతూ రాష్ట్ర ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు దీనిని రాష్ట్ర ప్రజానికం చూస్తున్నారు ప్రజలు రెండు సార్లు కర్రు కాల్చి వాత పెట్టిన కూడా బుద్ధి లేకుండా ఫామ్ హౌస్ లో కూర్చొని రాజకీయాలు చేస్తూ ప్రజలను మభ్య పెడుతన్నారు. మాజీ ముఖ్యమంత్రి ఫామ్ హౌస్ లో కూర్చొని విమర్శలు చేస్తూ సోషల్ మీడియా వేదికల ద్వారా దుష్ప్రచారం చేస్తున్నారు కానీ మన ప్రజా ప్రభుత్వం లో మన సిఎం రేవంత్ రెడ్డి మంత్రులు, ఎమ్మెల్యేలకు ఎల్లప్పుడూ అందుబాటు ఉంటూ ప్రజా సమస్యల మీద సమయం కల్పిస్తూ వాటిని పరిష్కరిస్తున్న ఏకైక సీఎం రేవంత్ రెడ్డి అని ఆయన అన్నారు.ప్రజల కోసమే ప్రజల వద్దకు ప్రజాపాలన తీసుకువచ్చిన ఒక గొప్ప వ్యక్తి సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మండల పార్టీ అధ్యక్షులు ఎల్లయ్య యాదవ్,కృష్ణయ్య, శ్రీధర్ రెడ్డి,పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ జాల నర్సింహా రెడ్డి,డాక్టర్ వేణుధర్ రెడ్డి,మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, కసిరెడ్డీ శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు,జాల తిలక్ రెడ్డి, సీనియర్ నాయకులు యుగంధర్ రెడ్డి,నారాయణ,వెంకటయ్య , మార్కెట్ కార్యదర్శి యం.కిరణ్ కుమార్,%జజ×% ఇన్చార్జి యం. శ్రీనివాస్ రావు,యువజన నాయకులు, పలువురు నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వారసత్వ హక్కులు లేని వారి నుంచి భూములను ఎలా కొంటారు

### తప్పుడు పత్రాలు సృష్టించిన వారిపై చర్యలు తీసుకోవాలి: యూసఫ్ బేగం వారసులు



వార్త మిర్రర్, మల్కాజ్ గిరి:వారసత్వ హక్కులు లేని వారి నుంచి భూములను ఎలా కొంటారో చెప్పాలని మల్కాజిగిరి కి చెందిన సూర్యనారాయణరెడ్డిని యూసఫ్ బేగం వారసులు అత్తాపూర్ కు చెందిన హజీబేగం, మాజీద్ షరీఫ్ లు ప్రశ్నించారు. మౌలాలి డివిజన్ ఆర్టిసి కాలనీలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మౌలాలి తిరుమలనగర్ లోని 398,399,409 సర్వే నంబర్లలో భూమిపై తాజ్ ఉన్నీసా బేగంకు 1966 లోనే హక్కులు కోల్పోయారని తెలిపారు. ఆమె వారసురాలైన కూతురు తహెర్ ఉన్నిసాబేగం తన తల్లి కంటే ముందే మరణించడం వల్ల ముస్లిం లా ప్రకారం తాజ్ ఉన్నిసా బేగం భూమిపై హక్కులు లేవన్నారు. తాజ్ ఉన్నిసా బేగం బతికి ఉన్నంత కాలం సదరు భూమిపై వచ్చే ఆదాయంలో కొంత డబ్బును జీవన భృతి కోసం పొందే విధంగా ఆమెకు, యూసఫ్ బేగం కు హైకోర్టు ద్వారా 211/1966 ప్రకారం రాజీ కుదిరిందని తెలిపారు. ఆమె మరణం అనంతరం ఆ హక్కుకు కూడా కోల్పోయారని వివరించారు. ఇది తెలియని వారు తప్పుడు పత్రాలు సృష్టించి వారసత్వ హక్కులు లేని వారి నుంచి కొనుగోలు చేశానని చెబుతున్నట్లు తెలిపారు. నాడు రాజకీయ అండ దండలతో తప్పుడు పత్రాలు సృష్టించి మా భూమిని లాక్కోవాలని ప్రయత్నిస్తున్నట్లు ఆరోపించారు. మాకు వారసత్వంగా వచ్చిన మొత్తం 315 ఎకరాల్లో పేదలకు ఇళ్ల స్థలాల కోసం పట్టా చేశామన్నారు. రైల్వే శాఖ భూసేకరణలో 69 ఎకరాలు పోతే నష్టపరిహారం తీసుకున్నట్లు తెలిపారు. మేము వారసులం కావటం వల్లే కేంద్ర ప్రభుత్వం మాకు నష్ట పరిహారం ఇచ్చిందన్నారు. ఈ భూమిని యూసఫ్ బేగం వారసులమైన మేము కె.చంద్రప్రకాష్ కు జీపీఏ చేశామన్నారు. సదరు సర్వే నంబరులలోని 19 ఎకరాలపై కన్నేసిన సూర్యనారాయణరెడ్డి దానిలోని 70 గజాల చొప్పున రెండు ఇళ్ల స్థలాలకు పన్ను కడుతూ భూమి మొత్తం పన్ను కడుతున్నట్లు అబద్ధాలు చెబుతునన్నాడని తెలిపారు. ఇప్పటికైనా తమ భూమి తమకి చెందే విదంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# పేర్వాల చంద్ర రెడ్డి మృతి బాధాకరం

### దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్:



డిండి అక్టోబర్ 16 వార్త మిర్రర్ :డిండి మండలం వావిల్ కోల్ గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ పేర్వాల చంద్ర రెడ్డి మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.బుధవారం వావిల్ కోల్ గ్రామంలో చంద్ర రెడ్డి మృతి దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ...చంద్ర రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.చంద్ర రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆయన వెంట టివిఎన్ రెడ్డి,మాధవరం శ్రీనివాస్ రావు,పేర్వాల జాంగా రెడ్డి,తీర్పతయ్య,సతి రెడ్డి, ఉన్నారు.



## మృతి చెందిన ఉప్పలచిన్న గాలయ్య కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించిన

### - స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన ఉప్పల చిన్న గాలయ బుధవారం రాత్రి అనారోగ్యంతో మరణించడం జరిగినది విషయం తెలుసుకున్న స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి కుటుంబానికి 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎడ్ల సత్తయ్య, బొడ్డు పెల్లి గాలయ్య ,ఉప్పల ఆంజనేయులు, రాసాల వెంకటేశం, మాజీ ఎంపీటీసీ ఏపూరి బాలరాజు ,ఉప్పల రాజయ్య, ఏపూరి గోపాలు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు



## ఆలూరు పాల ఉత్పత్తి దారులకు బోనస్ పంపిణీ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 16

కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలోని ఆలూరు సంఘంలో బోనస్ పంపిణీ జరిగింది. 1/4/2023 నుండి 31/3/2024 వరకు ఒక్క సంవత్సరం పాలు పోసిన రైతులకు లీటరు ఒక్కంటికి ఎనభై పైసలు పంపిణీ జరిగింది. మొత్తం సేకరణ లీటర్లు 47289. మొత్తం పంపిణీ రూపాయలు 37980. సంఘ సభ్యులు మొత్తం 125 కాగా అందులో సంఘానికి పాలు పోసిన సభ్యులు 90 మంది సభ్యులకు పంపిణీ చేయడం జరిగింది. అధ్యక్షులు మేక్కొండ రాంరెడ్డి, సూపర్వైజర్ భారతపు రాజేష్, వేతన కార్యదర్శి లక్కం మహేష్, పిట్టల శివ, రైతులు లైశెట్టి సాయన్న, పెద్దిరెడ్డి మల్లారెడ్డి, లింగన్న, నర్సారెడ్డి రైతులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ గా ప్రొ. ఇటికాల పురుషోత్తం ను నియమించిన సీఎం కు కృతజ్ఞతలు .... తెలంగాణ స్టూడెంట్ పొలిటికల్ జాక్ అధ్యక్షులు వలిగొండ నరసింహ



సికింద్రాబాద్,వార్త మిర్రర్ అక్టోబర్ 16.... దళిత బహుజన సామాజిక, స్వరాష్ట్ర తెలంగాణ ఉద్యమంలో టీజేఏసీలో క్రియాశీలక పాత్ర పోషించిన ఓయూ రిటైర్డ్ ప్రొ.ఇటిక్యాల పురుషోత్తం సేవలు గుర్తించి తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ గా నియమించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలని తెలంగాణ స్టూడెంట్ పొలిటికల్ జాక్ అధ్యక్షులు వలిగొండ నరసింహ పేర్కొన్నారు.తెలంగాణ వ్యాప్తంగా ఉన్న విద్యార్థుల పక్షాన, ప్రత్యేకంగా దళిత బహుజన సబ్బండ పీడిత వర్గాల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలంగాణ స్టూడెంట్ పొలిటికల్ జాక్ ఫౌండర్ ప్రెసిడెంట్ ఓయూ రీసెర్చ్ స్కాలర్, కాంగ్రెస్ నాయకులు వలిగొండ నరసింహ అన్నారు.



## నూతన రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చేర్మెన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన మాజీ జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి

వార్త మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 16 : రంగారెడ్డి జిల్లా గ్రంథాలయాల సంస్థల చైర్మన్ గా నూతనంగా ఎన్నికై బాధ్యతలు స్వీకరించినటువంటి ఎలుగంటి మధుసూదన్ రెడ్డికి శు భాకాంక్షలు తెలిపిన మాజీ జెడ్పిటిసి సభ్యులు బొక్క జంగారెడ్డి.ఈ సందర్భంగా జంగారెడ్డి మాట్లాడుతూ నూతనంగా గ్రంథాలయం చైర్మన్ గా ఎన్నికైనటువంటి మధుసూదన్ రెడ్డి ఇంకా ఎంతో ఎత్తుకు ఎదగాలని ప్రజా సేవలో ఎల్లప్పుడూ ముందుడనాలని కోరూకోవడం జరిగింది. రాష్ట్రంలో తొలిసారిగా వనిత పేరుతో మహిళలకు రీడింగ్ రూమ్..పోటీ పరీక్షల ప్రిపేరేషన్ వేదిక..చిన్నారుల్లో విజ్ఞాన చైతన్యానికి నిలయం గ్రంథాలయం,మనిషికి విజ్ఞానము ,మంచి పుస్తకం చదివే అలవాటు కంటే గొప్ప అదృష్టం ఏమి లేదు అని..ఆదిశగా రంగారెడ్డి ప్రజలకు , యువతీ ,యువకులకు, విద్యార్థులకు ఉపయోగపడేలా జిల్లా గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసారనీ తెలిపారు బడంగ్ పేట్ లో ఉన్న రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ భవనం తెలంగాణ లో అతి పెద్దదని తెలియజేయడం జరిగింది..రంగారెడ్డి గ్రంథాలయం ఒక ప్రత్యేకతను చాటుకోవాలి అని అందుకు ప్రత్యేకంగా మహిళలు బుక్స్ , పేపర్స్ చదువు కొనే వీలు ఉండేలా మహిళ రీడింగ్ రూమ్ ,అదేవిధంగా నిరుద్యోగ యువతి యువకులు కోసం పోటీ పరీక్షలకి చదువు కొనెల పుస్తకాలు ఏర్పాటు చేసి వారికి ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయాలన్నారు, అదేవిధంగా ఈరోజుల్లో సాంకేతిక పరిజ్ఞానంతో విద్యార్థులకు ఎన్నో అవసరాలు ఉంటున్నాయి కాబట్టి డిజిటల్ విభాగం , ముస్లిం ల కొరకు ఉర్దూ పుస్తకాలు కూడా ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.. అని తెలియజేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో సీనియర్ నాయకులు డిల్లి శ్రీధర్ ముదిరాజ్, కంబాలపల్లి విష్ణు వర్ధన్ రెడ్డి, సూరసాని వీరారెడ్డి,సింహ రెడ్డి, రాంరెడ్డి పన్నాల శ్రీకాంత్ రెడ్డి,జనార్దన్ రెడ్డి, దూదిపల చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు...

## ముత్యాలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగాశిక్షించాలి

### ధ్వంసం చేసిన మతోన్మాద దిష్టిబొమ్మ దహనం



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 16

ముత్యాలమ్మ ఆలయం ధ్వంసం చేసిన మతోన్మాద దిష్టిబొమ్మ దహనం చేసి రోడ్డుపైనే భైఠాయించి నిరసన తెలిపిన జయ దుర్గ సేవ సమితి సభ్యులు. జగిత్యాల జయ దుర్గ సేవ సమితి ఆధ్వర్యంలో మతోన్మాది దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా సమితి సభ్యులు మాట్లాడుతూ మొండా మార్కెట్ ముత్యాలమ్మ ఆలయంలోని అమ్మవారి విగ్రహాన్ని మతోన్మాద దుండగులు ధ్వంసం చేశారు. హిందూ దేవుళ్లంటే, హిందువుల మనోభావాలంటే అంత చులకనా అయిపోయాయా అంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలని, విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలంటూ సభ్యులు రోడ్డుపైనే భైఠాయించి నిరసన తెలిపారు. హిందూ దేవతల విగ్రహాలపై ఈ దాడులు ఏంటని జయ దుర్గసేవ సమితి తరపున ప్రశ్నిస్తున్న అన్నారు. వీటిని తాము తీవ్రంగా ఖండిస్తున్నమని, హిందూ దేశంలో హిందువులు ఆరాధించే దేవతల విగ్రహాలకే రక్షణ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు ముసిపట్ల లక్ష్మీనారాయణ, నలువాల శ్రీకాంత్, దాసరి దామోదర్, సిరికొండ సింగారావు, బిట్టు, గదే కార్తిక్, కరబూజ సాయి చరణ్, అన్నమనేని సాయి చరణ్ రావు , చందా నిఖిల్ రావు, చిట్ల సాయి, ప్రహాలద శ్రీనివాస్, సత్తన్న, ఉతురి గణేష్, నిఖిల్ రెడ్డి, సాయి భూషణ్, బిట్టు, అక్షయ్, బబ్లూ, బాలు, శివ, చోటు, మనీ, మనోహర్, మంజునాథ్, హర్షిత్, సాయి తేజ, శ్రీశాంత్, దీలీప్, ఈశ్వర్, అర్జున్, రోహిత్, మధు, వైష్ణవ్, విశాల్, సందీప్ , కొమ్మెర మధుకర్ , కొమ్మెర రాజేష్, ప్రదీప్ మోతే, బన్నీ , భాస్కర్ తదితర యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ లను వెంటనే విడుదల చేయాలి

### - ప్రభుత్వ డిగ్రీ కళాశాలల యాజమాన్యాలతో చర్చలు జరిపి విద్యార్థులకు న్యాయం చేయాలి



దేవరకొండ అక్టోబర్ 16 వార్త మిర్రర్ గత మూడేళ్లుగా పెండింగ్ లో ఉన్న పీజీ రియంబర్స్మెంట్ స్కాలర్షిప్పు తక్షణమే విడుదల చేయాలని,విడుదల చేయకపోవడంతో ప్రైవేట్ డిగ్రీ పేజీ కళాశాలలు ఈ నెల 14 నుండి రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ కళాశాలలో నిర్వదిక బంద్ లో భాగంగా దేవరకొండ, కొండమల్లేపల్లి మండలాల ప్రయివేట్ డిగ్రీ, జూనియర్ కళాశాల ల యాజమాన్యం చేస్తున్న బంద్ కి వామపక్ష విద్యార్థి సంఘాలు మద్దతు తెలియజేసి అనంతరం విద్యార్థులతో కలిసి బస్ స్టాండ్ దగ్గర రాస్తారోకో ,ధర్నా చేయడం చేయడం జరిగింది ఈ సందర్భంగా ప్రయివేట్ డిగ్రీ, జూనియర్ కళాశాలల యాజమాన్యం,వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ..... ప్రభుత్వం తక్షణమే స్పందించి రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయాలని నాన్ ప్రొఫెషనల్ 2000 కోట్లు ప్రొఫెషనల్ 4000 కోట్లు గాను పెండింగ్ ఉపకార వేతనాలు ఉన్నాయని,2021 -22 ప్రభుత్వం విడుదల చేసిన బకాయలు 30% 2022 -23 గాను 20%,2023 -24 గాను జీరో పర్సెంట్ బకాయిలు ఉండడంతో ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు నిర్వాదిక బంద్ నిర్వహిస్తున్నాయన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ వి విడుదల చేయకపోవడంతో ఈ నిర్వాదిక బంధు నిర్వహిస్తున్నట్లు ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు చెబుతున్నాయని, ప్రభుత్వం పేద విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమను కనబరుస్తుందని ఆయన విమర్శించారు.ఇప్పటికే గత మూడు ఏళ్లుగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.ఈ విద్యా సంవత్సరం నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉందని,ప్రైవేట్ విద్యాసంస్థల అసోసియేషన్లతోనే ప్రభుత్వం చర్చలు జరిపి విద్యార్థుల సమస్యకు పరిష్కారం చూపాలన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ భ్రష్టు పట్టిపోతుందని పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలని విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ప్రవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు భవనాల రెంటులు కట్టలేక కరెంటు బిల్లులు కట్టలేక ప్రైవేటు విద్యాసంస్థలు మూసేసే పరిస్థితికి వచ్చాయని విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ రాక పై చదువులకు వెళ్లడానికి సర్టిఫికెట్లు తీసుకోవడానికి డబ్బులు కట్టలేక పేద విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని ప్రభుత్వం వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లను విడుదల చేయాలి లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు ప్రవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలతో ప్రభుత్వం చర్చలు జరిపి విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాలి విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలి విద్యారంగ సమస్యలన్నిటిని పరిష్కరించాలని డిమాండ్ చేయడం జరిగింది ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసి విద్యార్థుల జీవితాలతోనే వెలుగులు నింపాలని విద్యార్థి సంఘ నాయకులు డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో దేవరకొండ కొండమల్లేపల్లి మండలాల ప్రయివేట్ డిగ్రీ, జూనియర్ కళాశాలల యాజమాన్యం,అధ్యాపకులు వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫలించిన కెఎల్ఆర్ కృషి

### మహేశ్వరం నియోజకవర్గం రోడ్లకు రూ. 17 కోట్లు మంజూరు

### తెలంగాణ ప్రభుత్వ పెద్దలకు కృతజ్ఞతలు: లక్ష్మారెడ్డి



మహేశ్వరం ప్రతినిధి వార్త మిర్రర్ అక్టోబర్ 16 : మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మా రెడ్డి కృషి ఫలించింది.మహేశ్వరం నియోజకవర్గానికి గ్రామీణ రోడ్లకు (కన్స్ట్రాక్షన్ ఆఫ్ రూరల్ రోడ్స్ రూ. 17 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని కె ఎల్ ఆర్ హర్షం వ్యక్తం చేశారు.మహేశ్వరం, కందుకూరు మండలాల్లో బీటీ, రోడ్ల విస్తరణ, బ్రిడ్జిల మరమ్మతులకు ఈ నిధులు వియోగిస్తామని కిచ్చెన్న తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన ముఖ్య మంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , మంత్రులు సీతక్క , జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు లక్ష్మారెడ్డి. మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధిపై దృష్టి సారించేలా ప్రభుత్వ పెద్దలను కలిసి గతంలో వినతిపత్రాలు అందజేశారు. ఫోర్త్ సిటీ, ఫార్మా, మెట్రో కారిడార్, హెల్త్ %డ% ఎడ్యుకేషన్ హబ్ లతో మహేశ్వరం నియోజకవర్గం మహానగరంగా మారుతున్న తరుణంలో రోడ్ల విస్తరణకు తెలంగాణ ప్రభుత్వం నిధులు మంజూరు చేయటం హర్షనీయమని కేఎల్ఆర్ తెలిపారు.ఇప్పటికే ఫాక్స్ కాన్ లాంటి అంతర్జాతీయ కంపెనీలతో స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం... పల్లెల్లో మౌలిక వసతుల కల్పనకూ పెద్ద పీట వేస్తుందని కెఎల్ఆర్ తెలిపారు.

## ప్రైవేట్ కళాశాల యాజమాన్యంలతో చర్చలు జరిపి సమ్మె విరమింపచేయాలి

### పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్

### ఎస్.ఎఫ్.ఐడివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రామావత్ లక్ష్మణ్ నాయక్, బుడిగ వెంకటేష్




దేవరకొండ అక్టోబర్ 16 వార్త మిర్రర్ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడుతూలి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లో ముఖ్య భూమిక పోషించిన పేద మధ్యతరగతి విద్యార్థులకు గత బిఆర్ యస్ ప్రభుత్వం స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడింది న్నారు.కావునా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా పేద మధ్యతరగతి విద్యార్థుల పక్షాన నిలబడి వారి చదువులు ముందు పోవాలంటే గత పెండింగ్లో ఉన్న స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో మార్పు కావాలి కాంగ్రెస్ రావాలని చెప్పిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి తన వద్దనే వుంచుకున్న విద్యాశాఖ ను పటిష్టం చేయడానికి ఎవరి మీద నమ్మకం లేక నావద్దనే వుంచుకున్నాను చెప్పిన రేవంత్ రెడ్డి సర్కార్ కు ఇంటర్, డిగ్రీ, పిజి, బిటెక్ ఇతర కోర్సుల కళాశాలలో చదివే విద్యార్థుల గోడు ప్రభుత్వాలకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు.పేద మధ్యతరగతి విద్యార్థుల చదువులు ముందు పోవాలంటే ప్రభుత్వ, ప్రయివేటు కళాశాలలో చదువుకునే ప్రతి విద్యార్థి కీ ఆర్ టి ఎఫ్, ఎంటిఎఫ్ పూర్తి స్థాయిలో నిధులు విడుదల చేస్తే విద్యార్థుల జీవితాలతో వెలుగులు నిండుతాయి అని అన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని యూనివర్సిటీ పరిధిలో ని ప్రయివేటు కళాశాల యాజమాన్యాలు సమ్మె నోటీసు ఇచ్చిన ప్రభుత్వం లో గాని విద్యా శాఖ అధికారులకు కాని చీమ కుట్టినట్లు లేదని అన్నారు.తక్షణమే విద్యా శాఖ అధికారులు, ప్రభుత్వ యంత్రాంగం ప్రయివేటు కళాశాల లో యాజమాన్యాలతో చర్చలూ జరిపి స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసి సమ్మె విరమింపచేయాలని కోరడం జరిగింది. ప్రస్తుతం డిగ్రీ విద్యార్థి సెమిస్టర్ పరీక్షలు వస్తున్న నేపథ్యంలో సమ్మె తో తరగతులు నడవకుండా పేద మధ్యతరగతి విద్యార్థులు చదువులు కోల్పోయే ప్రమాదం వున్నది తక్షణమే వారి న్యాయమైన డిమాండ్ల పరిష్కారం చేయాలని కోరారు. ప్రభుత్వం పంతాలకు పట్టింపులకు పోయి పేద మధ్యతరగతి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడితే ఈ ప్రభుత్వానికి కూడా గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని విద్యార్థుల తో పెట్టుకున్న ప్రభుత్వాలు బ్రతికి బట్ట కట్టలేదన్న చరిత్రను కాంగ్రెస్ ప్రభుత్వం మర్చిపోవద్దని హెచ్చరించారు. లేని పక్షంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల ను సమికరించి ఆందోళన లకు పిలుపు నివ్వడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఎస్.ఎఫ్.ఐ దేవరకొండ డివిజన్ అధ్యక్షుడు రామావత్ లక్ష్మణ్ నాయక్ ,డివిజన్ నాయుకులు నేర్లపల్లి జై చరణ్ ,జల్లెల ఇద్ధిరాములు, పోట్ల రాకేష్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## ఐ ఎన్ టి యు సి నారాయణపురం మండలశాఖ అధ్యక్షులుగా చెక్కనర్సింహా నియామకం

వార్త మిర్రర్, మునుగోడు ప్రతినిధి:

ముసుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు ఐ ఎన్ టి యు సి సంస్థాన్ నారాయణపురం మండల శాఖ అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన చెక్క నర్సింహా నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం చౌటుప్పల్ మండల కేంద్రంలోని రాజీవ్ స్మారక భవనంలో ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బోయ రామచందర్ మరియు మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు ఎస్.కె. బడేసాబ్ నరసింహ కి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చెక్క నరసింహ మాట్లాడుతూ తన నియమాకానికి సహకరించిన ఆల్ ఇండియా ఐ ఎన్ టి యు సి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి . సంజీవరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎర్రగోని నాగన్న గౌడ్, మరియు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు సుడుగు జీవన్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలోమాజీ ఉపసర్పంచ్ మైలారం రాములు, బైకని నరేందర్ యాదవ్,మాజీ వార్డ్ మెంబర్ బోయిని నర్సింహా, మాజీ ఐ ఎన్ టి యు సి గ్రామ శాఖ అధ్యక్షుడు చెక్క విజయ్,చింతల లింగస్వామి,అబ్బనగోని వంశీ,చెక్క కిరణ్ కుమార్,నూతి నర్సింహా,ఏనుగు శివ మరియు తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ సురామాంబ కంఠమహేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన చైర్మన్ బరిగెల హేమలత రాజు గౌడ్ దంపతులు

తుక్కుగుడా ప్రతినిధి వార్త మిర్రర్ అక్టోబర్ 16 : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలో శ్రీ సురామాంబ కంఠమహేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు చైర్మన్ దంపతులు... తుక్కుగూడ గ్రామానికి చెందిన బరిగల హేమలత రాజు గౌడ్ నూతనంగా చైర్మన్ గా నియమితులైన సందర్భంగా ఘనంగా సన్మానించిన తుక్కుగూడ గ్రామ గౌడ సంఘం నేతలు. బడుగు బలహీన వర్గాలకు గొంతుకగా స్థానికంగా ఉన్న ప్రతి సమస్య పరిష్కరించే , విధంగా అన్ని విధాలుగా ముందుంటానని హేమలత రాజు గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ గ్రామానికి చెందిన నేతలు పాల్గొన్నారు......



## శ్రీ విశిష్ట హాస్పిటల్ ప్రారంబించిన కౌన్సిలర్ రవి నాయక్,సప్పిడి లావణ్య రాజు ముదిరాజ్

తుక్కుగూడ వార్త మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 16 : తుక్కుగూడ మున్సిపాలిటీ తుక్కుగూడ టౌన లో మంకల్ చౌరస్తా ప్రాంతంలో కొత్తగా శ్రీ విశిష్ట హాస్పిటల్ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వెళ్లిన తుక్కుగూడ టౌన్ కౌన్సిలర్ రవి నాయక్ ,సప్పిడి లావణ్య రాజు ముదిరాజ్ నాయకులు వెంకట్ రెడ్డి తదితరులు కౌన్సిలర్ రవి నాయక్ డాక్టర్ రమేష్ నాయక్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ స్థానికంగా ఉన్న బీద మధ్యతరగతి వాళ్లకు దృష్టిలో ఉంచుకొని అందరికీ అనుకూలంగా ఉండేటట్టు డాక్టర్ ఫీజ్ హాస్పిటల్ బిల్లు గాని వెయ్యాలని చెప్పడం జరిగింది



## పేర్వాల చంద్రా రెడ్డి భౌతిక కాయాన్ని నివాళులర్పించిన ఎమ్మెల్యే బాలు నాయక్

డిండి అక్టోబర్ 16 వార్త మిర్రర్ :డిండి మండల పరిధిలోని వావికొల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఉప సర్పంచ్ పేర్వాల చంద్రా రెడ్డి గారు మరణించిన విషయం తెలుసుకొని బుధవారం నాడు వారి స్వగృహంలో పేర్వాల చంద్రా రెడ్డి భౌతిక కాయాన్ని నివాళులర్పించి,బాధిత కుటుంబానికి పరామర్శించి,భరోసా కల్పించి,వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ,వారి ఆత్మ శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. వారితో పాటు నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు, సిపిఐ రాష్ట్ర నాయకులు పల్లా నర్సింహా రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు లోకాసాని శ్రీధర్ రెడ్డి,భాస్కర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన విభాగ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## మాత్మాగాంధీ విగ్రహానికి వినతి పత్రము అందచేత

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 16

చౌటుప్పల్ పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక ప్రైవేట్ డిగ్రీ కళాశాలలైన మాతృశ్రీ ,గాయత్రి, నలంద కళాశాల యాజమాన్యం అధ్యాపక బృందం కలిసి మూడవ రోజు కొనసాగుతున్న నిరసన కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక గాంధీ పార్కు లో గలా మహాత్మాగాంధీ విగ్రహానికివినతి పత్రము అందచేశారు ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లోఫీజు రీయింబర్స్ మెంట్ ను విడుదల చేయాలని నలంద డిగ్రీ కళాశాల కరెస్పాండంట్ వి,రాజశేఖర్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరముల నుండి కళాశాల బిల్డింగుల రెంటులు కరెంట్ బిల్లులు కట్టలేక అధ్యాపకులకు జీతాలు చెల్లించలేక నానా ఇబ్బందులకు గురవుతున్నారు ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగామొండి వైఖరి విధానానికి వ్యతిరేకంగా పట్టణంలోని అన్ని కళాశాలల యాజమాన్యం అధ్యాపక బృందం కలిసి బంద్ ను పాటించారు. ప్రభుత్వం ఇప్పటికైనా సరైన నిర్ణయం తీసుకొని వెంటనే ఫీజు రీయింబర్స్ మెంట్ ను విడుదల చేయాలని కళాశాలలు పున: ప్రారంభం అయ్యేలా చొరవ చూపాలని కోరారు. ఈ బంద్ లో మాతృశ్రీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి.మహేందర్ రెడ్డి,గాయత్రి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆంజనేయులు,నలంద డిగ్రీ కళాశాల చైర్మన్ బత్తుల శంకర్ మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# ఓయూ కామర్స్ విద్యార్థులకు ఉద్యోగాలు రావడం అభినందనీయం... రిజిస్టర్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ





సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 16... ఓయూ క్యాంపస్ లో కామర్స్ లో స్నాతకోత్తర విద్య పూర్తి చేసిన దాదాపు 90శాతం విద్యార్థులకు ఉద్యోగావకాశాలు దక్కినట్లు డిపార్ట్ మెంట్ ప్రకటించింది. ఎంకాం, ఎంకాం ఐఎస్ చదివిన విద్యార్థులునాలుగో సెమిస్టర్ పూర్తికాకుండానే ఉద్యోగాలకు ఎంపిక కావటం పట్ల రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. లక్ష్మీర్నారాయణ ఆనందం వ్యక్తం చేశారు. ఓయూలో జరిగిన క్యాంపస్ రిక్రూట్ మెంట్లలో విద్యార్థులు డెలాయిట్, యూఎస్ కన్సల్టెంట్లుగా అత్యంత పోటీతత్వమైన ఉద్యోగాల్లో పోటీ పడి 7.6 లక్షల ప్యాకేజీతో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. డిగ్రీ లెక్చరర్లు, జూనియర్ లెక్చరర్లు, స్కూల్ టీచర్లు ఎస్ జీ టి స్కూల్ అసిస్టెంట్లు) సహా పలువురు విద్యార్థులు ఇటీవల ప్రభుత్వ పాత్రలకు ఎంపికయ్యారని వెల్లడించారు. పలువురు అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల ఫలితాల కోసం ఎదురుచూస్తున్నారని ప్రొఫెసర్ శేఖర్ ఇంద్రకంటి వెల్లడించారు. డిపార్ట్ మెంట్ నుంచి 20 మంది విద్యార్థులు ప్రతిష్టాత్మకమైన యూ జి సి జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ ( జే ఆర్ ఎఫ్)కి ఏటా అర్హత సాధిస్తా రని వెల్లడించారు. భారతీయ విశ్వవిద్యాలయాలలో అత్యధిక విజయాల రేటులో పొందే విద్యాసంస్థల్లో ఓయూ అగ్రభాగాన నిలిచిందని అధ్యాపకులు తెలిపారు. ఓయూ కామర్స్ విద్యార్థుల విజయానికి గుర్తుగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ సహా పలువురు ముఖ్యులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ ఎం. గంగాధర్, డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ కామర్స్ సీనియర్ ప్రొఫెసర్ డి. చెన్నప్ప, చైర్మన్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ ప్రొఫెసర్ కె. కృష్ణ చైతన్య, ప్లేస్ మెంట్ సెల్ అధికారి ప్రొ. ఇంద్రకంటి శేఖర్, ప్రొఫెసర్ ఎ. పాట్రిక్, ప్రొ.కవితా దేవి ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు పొందిన విద్యార్థులకు, అధ్యాపకులకు రిజిస్ట్రార్ శుభాకాంక్షలు తెలిపారు.

# గతంలోనే మోసపోయి ఓటు వేసి రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేస్తే రైతుబంధు లేదు,

### మహిళలకు 2500 లేవు, 4000 వృద్ధాప్య పింఛన్లు పెంచలేదు,




వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 16

భారతీయ జనతా పార్టీ ప్రాథమిక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చౌటుప్పల మున్సిపాలిటీ పరిధిలో పోలింగ్ బూత్ నెంబర్ 30, 31, 34, 35, 36,37, 38 లలో ఇంటింటికి తిరుగుతూ సభ్యత్వ నమోదు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నల్లగొండ జిల్లా బిజెపి అధ్యక్షులు శ్రీ నాగం వర్షిత్ రెడ్డి ఓటర్లను చైతన్య పరుస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను విస్మరించిందని, ఉన్న హామీలే అమలు చేయలేక ఇప్పుడు ప్రజలను మభ్యపెట్టడానికి ఇందిరమ్మ కమిటీలు గ్రామాలలో వేస్తున్నారని, ఈ కమిటీలతో ఒరిగేది ఏమీ లేదని, గతంలోనే మోసపోయి ఓటు వేసి రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేస్తే రైతుబంధు లేదు, మహిళలకు 2500 లేవు, 4000 వృద్ధాప్య పింఛన్లు పెంచలేదు, ఇప్పుడిక స్థానిక ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని ఇందిరమ్మ కమిటీలతోనే మరోసారి ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నాడని, ప్రజలు దీన్ని నమ్మవద్దని, భారత దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యంలో సుస్థిర ప్రభుత్వం ఉన్నదని,మోడీ సారథ్యంలోని భారతీయ జనతా పార్టీలో అనేకమంది సభ్యులుగా చేరాలని ఇంటింటికి తిరుగుతూ సభ్యత్వ నమోదు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మున్సిపల్ శాఖ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్, యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు రమణ గోని శంకర్, పోలోజు శ్రీధర్ బాబు, గుజ్జుల సురేందర్ రెడ్డి, దాసోజు బిక్షమాచారి, ఆలే చిరంజీవి ముత్యాల భూపాల్ రెడ్డి, ఉబ్బు బిక్షపతి, కడారి ఐలయ్య, కానుగు శేఖర్, కంచర్ల వెంకట్ రెడ్డి, గజం ఆనంద్, ఇటికాల దామోదర్ రెడ్డి, బత్తుల రాజశేఖర్, గోశిక నరహరి, బడుగు ధనుంజయ, బాతరాజు శంకర్ తదితరులు పాల్గొనడం జరిగినది.



## ఆ ర్టీ సి బస్సు కు తృటిలో తప్పిన ప్రమాదం

వార్త మిర్రర్ మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 16

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామ శివారులో జగిత్యాల డిపోకు చెందిన టీఎస్ 21 టి 2121 నెంబర్ గల బస్సు జగిత్యాల వైపు వెళుతుండగా బస్సు కింది భాగంలోని రాడ్ ఊడిపోవడం జరిగింది. వెంటనే డ్రైవర్ అప్రమత్తమై బస్సును నిలిపివేశారు. బస్సులో 53 మంది ప్రయాణికులు ఉండగా అందరూ సురక్షితంగా ఉన్నారు. ఈ సందర్భంగా ప్రయాణికులు డ్రైవర్ ను అభినందించారు.



## ప్రొ. ఇటికాల పురుషోత్తం ను ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ గా నియమించడ పట్ల సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు..... శ్రీరామ్ శివకుమార్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 16. తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్, ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం ను తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ గా నియమించినందుకు సీఎం ఎనుముల రేవంత్ రెడ్డికి ధన్యవాదాలని హైదరాబాద్ జిల్లా టీజేఏసీ చైర్మన్ మరియు కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కోఆర్డినేటర్ శ్రీరామ్ శివ కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సికింద్రాబాద్ లో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం కు కాంగ్రెస్ ప్రభుత్వం తగిన గుర్తింపును ఇవ్వదాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా టీజేఏసీ ట్రెజరర్ వంగా ఉపేందర్, పి. సుభాష్ టీజేఏసీ హైదరాబాద్ జిల్లా కోఆర్డినేటర్, గిరి రాజ్ ప్రతాప్ సతీష్, శామ్యూల్ వినయ్ తదితరులు సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు.



## మనసున్న మహానేత ముచ్చర్ల జనార్దన్ రెడ్డి మృతి చెందిన వారి కుటుంబాలకు ఆర్థిక చేయూత.





కల్వకుర్తి. ఊర్కొండ అక్టోబర్ 16 వార్త మిర్రర్ ప్రతినిధి:-ఊర్కొండ మండలంలోని వివిధ గ్రామాలలో మృతి చెందిన అనగా గుండ్లగుంటపల్లి గ్రామానికీ చెందిన పర్వతం రాములమ్మ,తిమ్మనపల్లి గ్రామానికి చెందిన జిడ్డు రాములు, రేవల్లి గ్రామానికి చెందిన వసంతపురం నాగమ్మ, అనారోగ్యాలతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది. ఆ గ్రామాలలోని తమ కార్యకర్తల ద్వారా విషయాన్ని తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు నాగర్ కర్నూలు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి మృతి చెందిన వారి కుటుంబాలకు వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపి తక్షణ సహాయంగా అంత్యక్రియల ఖర్చు కోసం బిజెపి మరియు ఊర్కొండ మండల యువసేన,కార్యకర్తల ద్వారా మృతి చెందిన ప్రతి కుటుంబానికి రూ”5000 రూపాయలు అందజేశారు. భవిష్యత్తులో కుటుంబాలకి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుండ్లగుంట పల్లి కార్యకర్తలు కప్పెర శ్రీనివాసులు ,ధర్మరాజు,మాజీ సర్పంచ్ ఆంజనేయలు, జంగయ్య, రమేష్, అశోక్, యాదగిరి. తిమ్మనపల్లి గ్రామ అధ్యక్షుడు ముత్యాలు,మండల కార్యదర్శి శివుడు, కార్యకర్తలు దండు ఆంజనేయులు,జిడ్డు రాములు,తిరుపతయ్య, యాదగిరి,శ్రీనివాసులు. గ్రామ పెద్దలు ఉప సర్పంచ్ రాజు. కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## ఆర్డీవో కు వినతిపత్రం అందజేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 16

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో గల ఆర్డీవో కార్యాలయంలో ఆర్డివో శేఖర్ రెడ్డి కి ఎస్ఎఫ్ఐ మున్సిపల్ అధ్యక్షులు దాసరి ప్రకాష్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు మాట్లాడుతూ... బంగారు గడ్డ నుండి తంగడపల్లి రోడ్డుకు వెళ్లే దారిలో 250 మీటర్ల దూరంలో ఉన్న రోడ్డును డ్రైనేజీ పైపుల గురించి త్రోవి పనులు పూర్తి చేయకుండా అలా ఉంచడంతో ఆ దారిలో ఉన్న మండల విద్యా కార్యాలయం, ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు సుమారు మొత్తం 700 మంది విద్యార్థులు ఆ దారి గుండా వెళ్లడానికి నానా అవస్థలు పడుతున్నారని ఆయన ఆర్డీవోకు తెలియజేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించి, విద్యార్థులకు ఇబ్బంది జరగకుండా చూడాలని ఆయన కోరారు. అదేవిధంగా మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి కూడా వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్, బండారి విక్రమ్, అజేందర్, సందీప్, ప్రవీణ్, సాగర్, శివమణి తదితర ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఉద్యోగం సాధించిన యువకుడికి సన్మానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 16

తల్లిదండ్రుల ప్రోత్సాహం....... మొక్కవోని పట్టుదల ఆత్మవిశ్వాసంతో ఇటీవలే వెలువడిన డీఎస్సీ ఫలితాల్లో గ్రామంలో మొట్టమొదటిసారి ప్రభుత్వ ఉద్యోగం సాధించి యువతకు ఆదర్శంగా నిలిచాడు ఆ యువకుడు. వివరాల్లోకి వెళితే రాయికల్ మండలంలోని వీరాపూర్ గ్రామానికి చెందిన దొమ్మటి గంగారాం-కమల దంపతుల కుమారుడు దొమ్మటి వెంకటేష్ ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఉద్యోగం సాధించి గ్రామ యువతకు ఆదర్శంగా నిలిచాడు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన విజినరీ యూత్ ఆధ్వర్యంలో బుధవారం ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నీలి మహేష్, అత్తినేని శేఖర్, నీలి మనోజ్, బత్తుల రమేష్, మాద శరత్ మరియు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## రజక యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల గాలయ్య మృతదేహానికి నివాళులర్పించిన

కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామిసంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 16:( వార్త మిర్రర్ ) నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన రజక యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల గాలయ్య బుధవారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందాడు. వారి అకాల మరణానికి చింతిస్తూ వారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి వారి కుటుంబానికి 5,000 రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఏపూరి సతీష్, పిఏసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ,మాజీ ఎంపీటీసీ ఏపూరి బాలరాజు,పున్నం యాదగిరి, ఏపూరి గోపాల్, రాచకొండ రమేష్ బాబు, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, ఉప్పల లక్ష్మణ్,లింగంపల్లి జంగయ్య,ఉప్పల నరసింహ,ఉప్పల శ్రీను, ఉప్పల నాగరాజు,అ%శీ%దె నరేష్ యాదవ్, లింగంపల్లి జంగయ్య,శీను, ఉప్పల లింగస్వామి, రజక సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ విగ్రహానికి పుష్పాభిషేకం

మందమర్రి అక్టోబర్ 16: వార్త మిర్రర్ ప్రతినిధి

రాష్ట్రంలో బీసీ కుల గణన ప్రక్రియ ప్రారంభించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానం సమీపంలో కల రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పుష్పాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, ముందుగా కుల గణన ప్రక్రియ ప్రారంభించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బిసి కుల గణన ప్రక్రియ మొదలు పెడుతూ జీఓ నెంబర్ 18ని విడుదల చేయడం సంతోషకరమని హర్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అర్హులైన ప్రతి ఒక్కరూ పట్టభద్రుల ఎన్నికలకు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

### - బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్

మందమర్రి అక్టోబర్ 16: వార్త మిర్రర్ ప్రతినిధి అర్హులైన ప్రతి ఒక్కరూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని భారతీయ జనతా పార్టీ (బిజెపి)జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ కోరారు. ఓటు హక్కు నమోదు కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆయన జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని గ్రీన్ సిటీ మాస్టర్స్ బ్యాడ్మింటన్ అకాడమీ లోని క్రీడాకారులను, పల్లవి మోడల్ పాఠశాల లోని ఉపాధ్యాయులను కలిసి, అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కోరారు. ఓటు హక్కు నమోదుకు బిజెపి జిల్లా కార్యాలయం నెంబర్ 9160603222 ను సంప్రదిస్తే, తామే ఓటు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బింగి ప్రవీణ్, బియ్యాల సతీష్ రావు, బొలిశెట్టి అశ్విన్ లు పాల్గొన్నారు.

# దుర్గమ్మ కరుణా, కటాక్షంతోనే ఈ స్థాయికి వచ్చాను!

## - రామబాణం కళాశాల ప్రాంగణంలో ఘనంగా అమ్మవారు ఊరేగింపు

విశాఖపట్నం వార్త మిర్రర్ మహోత్సవం రెండుసార్లు ఎమ్మెల్యే చేసిన దక్షణ ప్రజలకు మేలు జరగాలి ఇప్పటికీ ఎమ్మెల్యే గానే ఆదరిస్తున్న వారి ప్రేమకు రుణపడి ఉంటా! - దక్షిణ మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ తల్లిదండ్రుల దీవెనలతో ఉన్నత ఉద్యోగం సాధించినప్పటికీ ఈ స్థాయికి ఎదగడానికి శ్రీ కనకదుర్గమ్మ కటాక్షమేనని మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. 104 లోగల వైజాగ్ డిఫెన్స్ అకాడమీ, రామబాణం కళాశాల ప్రాంగణంలో శ్రీదేవి శరన్నవరాత్రుల ముగింపు, ఊరేగింపు ఉత్సవం ఘనంగా నిర్వహించారు. 9 రోజుల ప్రత్యేక పూజలతో పాటు, నిత్య హోమం వైభవంగా జరిగింది. వాసుపల్లి గణేష్ కుమార్, ఉషా రాణి దంపతులు, కుమారుడు సూర్య, సౌందర్య రాశి, దంపతులు, అలాగే వాసుపల్లి మాతృమూర్తి అమ్మాజీ చిన్న కుమారుడు సాకేత్, కళాశాల సిబ్బంది అందరూ బుధవారం ఉదయం జరిగిన హోమంలో పాల్గొన్నారు. శ్రీ కనకదుర్గమ్మ ను ఆరాదిస్తూ ధూప దీప నైవేద్యాలతో పాటు అనేక రకాల పళ్ళు, ఫలహారాలు, వివిధ రకాల స్వీట్లు అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. అనంతరం పూజలో పాల్గొన్న వారందరికీ అన్న ప్రసాదాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ ఐదు ప్రాంతాలలో ఐదు కళాశాలాలు, 5వేల మంది సిబ్బంది, వేలాది మంది విద్యార్థులు, 11,500 తమ కళాశాల నుండి కోర్సు పూర్తి చేసిన విద్యార్థులు డిఫెన్స్, నేవి, ఆర్మీ, తదితర సంస్థల్లో ఉన్నత ఉద్యోగాలు సాధించి, వైజాగ్ డిఫెన్స్ అకాడమీ రామబాణం లాంటి విజయవంతమైన కళాశాలలో నడుస్తున్నాయంటే ఆ దుర్గమ్మ ఆశీస్సులతోనే అన్నారు. 30 ఏళ్లుగా దసరా ఉత్సవాలు చేస్తూ అమ్మవారిని క్రమం తప్పకుండా ఆరాధిస్తున్నామన్నారు. తనని రెండుసార్లు ఎమ్మెల్యేగా దీవించిన దక్షిణ ప్రజలు ఏప్పుడూ సుఖ సంతోషాలతో అమ్మవారి కరుణ కటాక్షం ఉండాలన్నారు. ఇప్పటికీ తనని ఎమ్మెల్యే గా అనుకుని, వివిధ సమస్యలు సాయం కోసం వస్తున్నారన్నారు. ఎక్కడికి వెళ్లినా ఎమ్మెల్యే గానే చూస్తున్న తన దక్షణ ప్రజలకు, ఆంధ్ర రాష్ట్ర ప్రజలు సీఎంగా కోరుకుంటున్న జగనన్న 2025 జమిలి ఎలక్షన్లో అత్యధిక సీట్లతో ముఖ్యమంత్రి కాబోతున్నారని అమ్మవారి పాదాలు ముద్దాడి చెబుతున్నానని స్పష్టం చేశారు. వంద రోజులు గడిచిన ప్రజలకు ఏమి



చేయలేని కూటమి ప్రభుత్వం రూపాయి అవినీతి లేకుండా ప్రజలకు ఎన్నో పథకాలు నేరుగా వారి అకౌంట్ల లోకి చెరవేసి ఆదుకున్న జగనన్న పై దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికీ ప్రజలు జగనన్న ఉంటే వారి పిల్లలకు అమ్మ ఒడి, అక్క చెల్లెమ్మలకు ఆసరా, ఆటో కార్మికులకు అండగా 10,000 వివిధ వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందుకునే వాళ్లమని వారే చెబుతున్నారన్నారు. జగనన్న ముఖ్యమంత్రిగా ఉంటే బుడమేరు వరద బాధితులకు మూడవ రోజే ఒక్కొక్క ఇంటికి లక్ష రూపాయలు అందేవని వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. ఏదేమైనా కనకదుర్గమ్మ ఆశీస్సులతో మళ్లీ ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు మంచి జరగాలని వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో 37వ వార్డు కార్పొరేటర్ చెన్నా జానకిరామ్, వార్డ్ ప్రెసిడెంట్లు కనక రెడ్డి, పీతల వాసు,లండ రమణ, దశమంతుల మాణిక్యాలరావు,ముజీబ్ ఖాన్, సకల భక్తుల ప్రసాద్ అమ్మాజీ,వద్దది దిలీప్, కోన శంకర్,భాను,గనగళ్ల రామరాజు, చింతూకాయల వాసు, కళాశాల సిబ్బంది, దక్షిణ వైసీపీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## గత ప్రభుత్వంతోనే మొదలైన సింగరేణి విధ్వంసం

### - సింగరేణిలో కొత్త గనులు, కొత్త పనులు కావాలి
### - నూతన గనులతోనే ఏరియా భవిష్యత్తు
### - హెచ్ఎంఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు జె శ్రీనివాస్

మందమర్రి అక్టోబర్ 16: వార్త మిర్రర్ ప్రతినిధి తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర వచ్చిన తర్వాత సింగరేణికి నూతన గనులు లభించి, స్థానిక యువతకు పనులు వస్తాయనుకుంటే, గత ప్రభుత్వంతోనే సింగరేణి విధ్వంసం మొదలైందని సింగరేణి మైనర్స్, ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ (హెచ్ఎంఎస్) ఏరియా ఉపాధ్యక్షుడు జె శ్రీనివాస్ ఆరోపించారు. బుధవారం ఏరియాలోని ఆర్కేపి ఓసిపిపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2014 నుండి 2024 వరకు గడిచిన 10 ఏండ్ల కాలంలో సింగరేణి యాజమాన్యం ఒక నూతన గనిని సైతం ప్రారంభించకపోవడం శోచనీయమన్నారు. సింగరేణిలో 2014లో 65 వేల మంది కార్మికులు ఉండగా, ప్రస్తుతం 40 వేల మంది కార్మికులు మాత్రమే ఉండటమే అభివృద్ధా అని ప్రశ్నించారు. సింగరేణికి జెన్కో తదితర థర్మల్ విద్యుత్ కేంద్రాలు చెల్లించాల్సిన బకాయిలు 34 వేల కోట్ల రూపాయలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏరియాలోని ఆర్కేపి ఓసిపి ని సరైన ప్రణాళిక లేక మూసి వేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా అటవీశాఖ క్లియరెన్స్, ఫ్యూచర్ అడ్వాన్స్ థింకింగ్ ప్రణాళిక లోపం వలన కార్మికుల ఇబ్బందుల పాలు అవుతున్నారని ఆరోపించారు. ఏరియా బతకాలంటే ఆర్కేపి ఓసిపీ, కేకే 6, శ్రావణ్ పల్లి ఓసిపి లను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వెల్ది సుదర్శన్, చొప్పరి రామస్వామి, ప్రభాకర్ లు పాల్గొన్నారు.

## రాయికల్ నూతన ఏఈ గా తుమ్మల నవీన్



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 16 జగిత్యాల జిల్లా రాయికల్ మండలం విద్యుత్ శాఖ ఏఈగా నూతనంగా శ్రీ తుమ్మల నవీన్ బాధ్యతలు స్వీకరించారు. ఈ ఈ సందర్భంగా ఏఈ తుమ్మల నవీన్ మాట్లాడుతూ మండలంలో విద్యుత్ కోతల వల్ల మరియు ఇతర రిపేర్ల వలన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్బంగా ఆయనకు విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది, మండల నాయకులు అభినందనలు తెలిపి స్వాగతం పలికారు.



## ప్రభుత్వం డిగ్రీ /పీజీ ఫీజు రియంబర్స్మెంట్ నిధులను మంజూరు చేయాలి

వార్త మిర్రర్ యాదాద్రి జిల్లా ప్రతినిధితో రాపర్తి సురేష్ గౌడ్

తెలంగాణ రాష్ట్రంలో గత మూడు సంవత్సరాలుగా ప్రైవేటు జూనియర్ డిగ్రీ/పీజీ పారామెడికల్, కళాశాలలకు అందాల్సిన (ఆర్ డి ఎఫ్) బకాయి నిధులను ప్రభుత్వం విడుదల చేయకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ/ పిజి కళాశాలలో బందుకు పిలుపు కొనసాగుతుంది అని అన్నారు రాపర్తి సురేష్ గౌడ్ కళాశాలలు నిర్వాణ భారం కష్టంగా ఉందని తెలియపరిచారు,నిధులు లేక కళాశాలలో నడపలేని పరిస్థితుల్లో యాజమాన్యం ఉందని వారి పట్ల విద్యార్థుల భవిష్యత్తు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉందని వారు తెలిపారు. ప్రైవేటు డిగ్రీ /పీజీ కళాశాలల కు రాష్ట్రవ్యాప్తంగా మద్దతు లభిస్తుందని తక్షణమే ఫీజు రియంబర్స్మెంట్ నిధులను మంజూరు చేయాలని తెలిపారు రంగారెడ్డి జిల్లా డిగ్రీ కళాశాల కమిటీ అధ్యక్షులు రాపర్తి సురేష్ గౌడ్



## ఘనంగా బీజేవైఎం నేత గూడూరు మంజునాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు

### - అన్నదాన కార్యక్రమాలు నిర్వహించిన మిత్రులు, పార్టీ కార్యకర్తలు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గూడూరు మంజునాథ్ రెడ్డి జన్మదిన వేడుకల్ని మిత్రులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు, హైదరాబాద్ లో 80 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు, సంస్థాన్ నారాయణపురం లో మిత్రులు కేకులు కట్ చేసి శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మిత్రులు, పార్టీ నాయకులు మాట్లాడుతూ గూడూరు మంజునాథ్ రెడ్డి గ్రామంలో తన తండ్రి జ్ఞాపకార్థం ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, భారతీయ జనతా పార్టీ బలోపేతంకై ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న మా నాయకుడు గూడూరు మంజునాథ్ రెడ్డి జన్మదిన వేడుకల్ని ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు, ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు మిత్రులు పాల్గొని గూడూరు మంజునాథరెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు



## ఆర్థిక సహాయం అందజేత రాపర్తి సురేష్ గౌడ్

సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 16:( వార్త మిర్రర్ ) నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన ఉప్పల చిన్నగాలయ బుధవారం రాత్రి అనారోగ్యంతో మరణించడం జరిగినది వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ప్రముఖ వ్యాపారవేత స్ఫూర్తి విద్య సంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ కుమార్ గౌడ్ వారి కుటుంబానికి 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎడ్ల సత్తయ్య బొడ్డు పెళ్లి గాలయ్య ఉప్పల ఆంజనేయులు రాసాల వెంకటేశం మాజీ ఎంపీటీసీ ఏపూరి బాలరాజు ఉప్పల రాజయ్య ఏపూరి గోపాలు యాదయ్య తదితరులు పాల్గొన్నారు



## రైతులకు బహుమతిగా ఎత్తిపోతల ప్రాజెక్టులు పూర్తి చేసి అందించాలి

### - ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, అక్టోబర్ 16:- (వార్త మిర్రర్) హైదరాబాద్ లో రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం జరిగిన నీటిపారుదల శాఖ ఉన్నత అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ మిర్యాలగూడ నియోజకవర్గంలో నూతనంగా ప్రారంభించిన దున్నపోతు గండి ప్రాజెక్టు, బొత్తల పాలెం - వాడపల్లి ఎత్తిపోతలు, వీర్లపాలెం ఎత్తిపోతలు,తోపుచర్ల ఎత్తి పోతల, కేశవపురం - కొండ్రపోల్ ఎత్తిపోతల పథకం చిట్యాల, నడిగడ్డ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీల గురించి అధికారులతో కలసి చర్చించారు. ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేసి మిర్యాలగూడ నియోజకవర్గ రైతులకు బహుమతిగా అందించాలని మంత్రి గారిని అధికారులను కోరారు. సమావేశంలో జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..